క్లుప్తంగా

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

మదనపల్లె : జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రెండవ అదనపు జిల్లా జడ్జి పి.భాస్కర్ రావు అన్నారు. గురువారం మదనపల్లె న్యాయస్థాన ప్రాంగణంలో నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌లో వివిధ కేసుల్లో కక్షిదారులు హాజరై తమ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. రాజీయే రాజమార్గమని తెలిపారు. సివిల్ కేసులు, నగదు లావాదేవీలు, చెక్‌బౌన్స్, మోటార్ సైకిల్ యాక్సిడెంట్స్ తదితర కేసులను ఇరువర్గాల కక్షిదారులు చర్చించుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. కేసు వాదించుకుంటే ఎవరో ఒకరే గెలుస్తారని, కలిసి చర్చించుకుంటే ఇద్దరూ గెలుస్తారన్నారు.

నేడు గడప గడపకూ మన ప్రభుత్వం

వాల్మీకిపురం: మండలంలోని చింతపర్తి గ్రామంలో గురువారం ఉదయం 6గంటల నుంచి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్ తెలిపారు. ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకొని, పరిష్కార సమస్యలను అక్కడిక్కడే పరిష్కరిస్తారని తెలిపారు. మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు హాజరుకావాలని వారు కోరారు.

కవులకు సన్మానం

మదనపల్లె సిటీ: తిరుపతి మహతి ఆడిటోరియం నిర్వహించిన ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని కవితాగానం చేసిన మదనపల్లెకు చెందిన కవులకు సన్మానం చేశారు. కవులు యుగంధరాచారి, వి.ఎం.నాగరాజు, శ్రీనివాసులు, రామమోహన్‌రెడ్డి, కుమారస్వామి, సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు మునిగోపాలకృష్ణలను అభినందించి శాలువలు కప్పి సన్మానించారు.

మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపిక

గుర్రంకొండ: 2022–23 విద్యాసంవత్సరానికి ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ కోసం గుర్రంకొండ ఉర్దూ జెడ్పీహైస్కూల్‌కు చెందిన విద్యార్థిని రజియా సుల్తానా ఎంపికైనట్లు హెడ్మాస్టర్ మహ్మదాలీ తెలిపారు. బుధవారం స్థానిక హైస్కూల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రజియా సుల్తానా స్థానిక జెడ్పీహైస్కూల్లో ఎనిమిదవ తరగతి చదువుతోందన్నారు. ఇటీవల ఎన్ఎమ్ఎమ్ ఎస్ వారు నిర్వహించిన పరీక్షల్లో 97 మార్కులు సాధించి జాతీయ స్కాలర్‌షిప్పుకు ఎంపికైందన్నారు . మాజీ ఎంపీపీ జమీర్‌ఆలీఖాన్, ఎంపీటీసీ ఖదీర్, స్కూల్ కమిటీ చైర్మన్ సైదుల్లా విద్యార్థినిని అభినందించారు.

వైభవంగా పటాలమ్మ ఊరేగింపు



రామసముద్రం: రామసముద్రం –పుంగనూరు ప్రధాన రహదారి మార్గంలోని వనగానిపల్లె సమీపంలో ఉన్న శ్రీపటాలమ్మ అమ్మవారి ఊరేగింపు మంగళవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. బళ్ళారి డ్రమ్ములు, బ్యాండు వాయిద్యాల నడుమ వనగానిపల్లె, జోగిండ్లు, గుంతయంబాడి , కుప్పనపల్లె, దిగువపల్లె, ఎటవాకిలి, పత్తెమ్మగారిపల్లె గ్రామాల్లో ఘనంగా ఊరేగించారు. ఇంటింటా మహిళలు అమ్మవారికి కర్పూర హారతులు అందించి మొక్కులు చెల్లించుకున్నారు.

పారిశుధ్య కార్మికులకు బియ్యం పంపిణీ



కార్మికులకు బియ్యం పంపిణీ చేస్తున్న సర్పంచ్ డాక్టర్ హబీబ్‌బాషా

పీలేరు : స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు 120 మందికి వైఎస్సార్‌సీపీ నాయకులు మనోదయరెడ్డి బుధవారం సర్పంచ్ డాక్టర్ హబీబ్ బాషా చేతులమీదుగా బియ్యం కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మనోదయ రెడ్డి ప్రతి ఏటా తమ తల్లిదండ్రులు హెలన్ కుమారమ్మ, నారాయణ రెడ్డిల జ్ఞాపకార్థం పేదలకు బియ్యం పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో సహదేవరెడ్డి, మధు, సాంబశివరెడ్డి, రామచంద్రారెడ్డి, ఈవో రెడ్డిప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

15న ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మీటింగ్

మదనపల్లె : మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం ఈనెల 15న సబ్ కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్నట్లు ఆర్డీఓ ఎం.ఎస్.మురళి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు సబ్ కలెక్టరేట్‌లో జరిగే మానిటరింగ్ కమిటీ సమావేశానికి డివిజన్‌లోని కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వశాఖల అధికారులు, ప్రజాసంఘాల నాయకులు హాజరుకావాలని కోరారు.

చేనేతలకు అండగా వైఎస్సార్ సీపీ

- కరోనా కష్టకాలంలోనూ నేతన్న నేస్తం అమలు
- ఆదరణలో నాసిరకం పనిముట్లతో మోసం చేసిన టీడీపీ
- చేనేత పరికరాల పంపిణీలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా



జాకార్డ్ యంత్రాలను చేనేత కార్మికులకు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె : నేతన్న ముఖంలో చిరునవ్వు చూడాలనే ఆశతో ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ కరోనా కష్టకాలంలోనూ మగ్గం ఉన్న ప్రతి చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.24వేల ఆర్థిక సాయం అందించి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అండగా నిలిచిందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. చేనేత, జౌళి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని చౌడేశ్వరి కల్యాణమండపంలో వివేకానంద బ్లాక్‌లెవెల్ చేనేత క్లస్టర్, కోళ్లబైలుకు చెందిన 142 మంది చేనేత కార్మికులకు రెండోవిడత నిధుల్లో భాగంగా రూ.32.1480 లక్షల విలువ చేసే పరికరాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నవాజ్‌బాషా చేనేత కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజాసంకల్పపాదయాత్రలో భాగంగా ప్రతిపక్షనాయకుడి హోదాలో మదనపల్లె నియోజకవర్గం సీటీఎం వద్ద సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేనేత కార్మికులతో జరిగిన ఆత్మీయసమ్మేళనంలో సమస్యలను తెలుసుకున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చేనేతల సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించి దేశంలో ఎక్కడాలేని విధంగా చేనేతలకు పెద్దపీట వేశారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఆదరణ పథకం పేరుతో నేతన్నలకు నాసిరకం పనిముట్లను పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం 50 ఏళ్లు దాటిన ప్రతి నేత కార్మికుడికి వృద్ధాప్య పింఛన్ అందిస్తూ, చీరల తయారీకి అవసరమైన సిల్క్‌ను సబ్సిడీపై అందిస్తోందన్నారు. మదనపల్లెలో నేతన్నలకు సిల్క్‌డిపోను అందుబాటులోకి తెచ్చామన్నారు. జిల్లా చేనేత, జౌళిశాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజారామ్ మాట్లాడుతూ..మదనపల్లెలో 10,000 మందికి పైగా నేతకార్మికులు ఉన్నారని, ప్రతి చేనేత కుటుంబానికి లబ్ధి కలగాలని రాష్ట్రప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో మోటరైజ్డ్ జకార్డ్, ఇతర పరికరాలను అందిస్తున్నట్లు తెలిపారు. మదనపల్లె నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్నటువంటి వివేకానంద బ్లాక్‌లెవెల్ చేనేత క్లస్టర్‌తో పాటుగా కొత్తగా మరో 3 క్లస్టర్లు ఏర్పాటుకు కేంద్రప్రభుత్వంకు ప్రతిపాదనలు పంపామన్నారు. అనుమతులు వచ్చిన వెంటనే వీలైనంత ఎక్కువమంది నేతకార్మికులకు నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడంతో పాటు ఆర్థికంగా వృద్ధి చెందేందుకు తోడ్పాటును అందిస్తామన్నారు. ప్రస్తుతం జౌళిశాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న పరికరాలతో ప్రతి నేత కార్మికుడు రోజుకు రూ.1,000కు పైగా కూలి సంపాదించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో జిల్లా చేనేత,జౌళిశాఖ ఏడీ శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు ఎం.వి.రమణ, రామిశెట్టిశివయ్య, ఎస్వీ. రమణ, మేస్త్రీశ్రీనివాసులు, ఆర్.వి.శివారెడ్డి, వైఎస్సార్ సీపీ చేనేతవిభాగం నాయకులు భువనేశ్వరిసత్య, దండురామాంజులు, శివయ్య, బండిమనోహర్, మునిశేఖర్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, తొగటవీరక్షత్రియసంఘం అధ్యక్షులు ఉప్పురామచంద్ర, ఆంజనేయులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి



వైఎస్సార్ ఆసరా చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

ములకలచెరువు: మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల కేంద్రంలోని కేజీఎస్ కళ్యాణ మండపంలో మూడో విడత వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పొదుపు సంఘాలు దేశంలోనే అగ్రగామిగ నిలిచాయని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పొదుపు సంఘాలు నిర్వీర్య దశకు చేరుకున్నాయని తెలిపారు. గత ఎన్నికల సమయంలో ఓట్ల కోసం టీడీపీ ప్రభుత్వం పసుపు – కుంకుమ పేరుతో చెక్కులు పంపిణీ చేశారని, మహిళల ఆర్థికాభివృద్ధి కోసం కాదన్నారు. ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. మహిళల రక్షణకు దిశ యాప్, మహిళల పేరుతోనే ఇళ్ల స్థలాలు, బిల్లు, పేదరిక నిర్మూలనకు వైఎస్సార్ ఆసరా, చేయూత, సున్నావడ్డీ పథకాలతో మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం భరోసా ఇస్తున్నట్లు తెలిపారు. మండలానికి చెందిన 870 సంఘాలకు రూ.7.84 కోట్లు నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. ప్రజలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉందని, హామీ ఇస్తే పక్కాగా అమలుచేస్తుందని బలంగా విశ్వసిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సాయిలీలా, జెడ్పీటీసీ సభ్యుడు మోహన్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ ఏవీ.గౌరీశంకర్‌రెడ్డి, సర్పంచులు జయచంద్ర, విష్ణు, రాంబాబు, మహబూబ్, సునిత, రమత్‌బీ, రెడ్డెప్ప, ఎంపీటీసీలు వెంకటరామిరెడ్డి, రేష్మా, ఆయిషా, క్రిష్టాప్ప, సుధాకర్, నరసింహులు, నాయకులు పాల్గొన్నారు.

జగన్‌కు నిండుగా మహిళల ఆశీస్సులు

బి.కొత్తకోట: సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి మహిళల ఆశీస్సులు నిండుగా ఉన్నాయని, మళ్లీ ఆయన్ను సీఎంగా చేసుకుందామని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆసరా చెక్కు పంపిణీ సభ జరిగింది. ఈ సభలో ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె అభివృద్ధిపై చంద్రబాబు, లోకేష్‌లు విషం కక్కుతున్నారన్నారు. వారు అభివృద్ధి విఘాతకులు. గత పాలనలో అభివృద్ధి లేదు, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని విస్మరించి విమర్శలు చేస్తున్నారని అన్నారు. 75 ఏళ్ల తంబళ్లపల్లె చరిత్రలో ప్రస్తుతం జరిగిన అభివృద్ధి, జరుగుతున్న అభివృద్ధి గతంలో జరగలేదన్నారు. ఈ అభివృద్ధి ప్రతిపక్ష పార్టీలకు మింగుడు పడటక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇప్పటికే రూ.4,300 కోట్లతో హంద్రీనీవా–గాలేరు–నగరి ప్రాజెక్టుల అనుసంధానం, రూ.1.912 కోట్లతో పుంగనూరు ఉపకాలువ విస్తరణ పనులు, రూ.4,320 కోట్ల వాటర్‌గ్రిడ్ పనులు, ఒక్క తంబళ్లపల్లె నియోజకవర్గంలోనే రూ.600 కోట్ల రోడ్ల పనులు, రైతులకు ఉచితంగా ఏడు వేల ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంబాలు, కొత్తగా ఆరు విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేయించినట్లు చెప్పారు. ఆర్థికంగా వెనుకబడిన పేదల అభివృద్ధి కోసమే పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కమిషనర్ పలసాని నరసింహప్రసాద్, తహసీల్దార్ ధనుంజయలు, ఎంపీడీఓ శంకరయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ డీఆర్.ఉమాపతి, సురేంద్ర, జెడ్పీటీసీ రామచంద్ర, సింగిల్‌విండో చైర్మన్ అమరనాథ్, కురబలకోట ఎంపీపీ దస్తగిరి, హౌసింగ్ డీఈ శ్రీహరిరావు, పద్మశాలి డైరెక్టర్ సురేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



కలకడ : సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

వాల్మీకిపురం: పేదల పక్షపాతిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన పాలనలో పేద, మధ్య తరగతి వర్గాల అభివృద్ధికి పాటుపడుతున్నారని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చింతపర్తి బీసీ కాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, కాలువలు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ దీపాలు, పింఛన్లు, ఇండ్లు తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, వాటి వల్ల ప్రతి ఇంటికి కలిగిన లబ్ధిని వివరిస్తూ ప్రత్యేక బ్రోచర్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన పథకాలతో నిరుపేదలు సైతం ఉన్నత విద్యను అభ్యసించేలా చర్యలు తీసుకున్నామన్నారు. సచివాలయ వ్యవస్థతో ప్రతి పథకాన్ని ప్రజలకు చేరువ చేస్తున్నామని, సచివాలయ సిబ్బంది కూడా మానవతా దృక్పథంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్, నాయకులు ఓరుగంటి రమేష్, లక్ష్మినారాయణ రెడ్డి, రామక్రిష్టారెడ్డి, శ్రీనాథ రెడ్డి, వెంకట్రమణ, కిరణ్ కుమార్, మోహన్ రెడ్డి, ఫారుఖ్, చెంగల్‌రెడ్డి, మెంబర్ శీనా, రవి, నీళ్ల భాస్కర్, రాయుడు, శీనా, ఆనంద, సుధాకర, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే..

కలకడ : ప్రజా సమస్యలు పరిష్కరించడానికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని ప్రభుత్వశాఖల సిబ్బందితో కలిసి గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని కె.బాటవారిపల్లె పంచాయతీ కూచివారిపల్లె, నీలప్పగారిపల్లె, బాటవారిపల్లె గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులతో కలిసి ఇంటింటా పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొత్త కాలనీలో సిమెంట్ రోడ్డు కావాలని కోరగా వెంటన అంచనాలు సిద్ధం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. నీలప్పగారిపల్లెలో నీరు అందడం లేదని, పైప్‌లైన్, కుళాయిలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, సిగిల్‌విండో అధ్యక్షుడు కమలాకర్‌రెడ్డి, కోన సర్పంచ్ జల్లా రాజగోపాల్‌రెడ్డి, మోహన్‌రాజ్ , రవికుమార్, జీపులక్రిష్ణ, జయప్రకాష్, నాగరాజ, రెడ్డెప్ప, కుమార్‌నాయుడు, తహసీల్దార్ రాము, ఎంపీడీఓ నారాయణ పాల్గొన్నారు.

ప్రశాంతంగా గంగమ్మ జాతర

కురబలకోట: మండలంలోని తెట్టు పాలేటి గంగమ్మ మూడు రోజుల జాతర ప్రశాంతంగా సాగింది. బుధవారం తిరునాల జోరుగా సాగింది. వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున జనం తరలి వచ్చారు. మంగళవారం రాత్రి వివిధ గ్రామాల నుండి చాందినీ బండ్లు తరలి వచ్చాయి. ఆలయ కమిటీ చైర్మన్ పూజారి అంజి ఆధ్వర్యంలో తెట్టు వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొరివి జగన్నాధరెడ్డి వెంట రాగా ఆగ్రామ సర్పంచ్ నులక మనోహర్ రెడ్డి అమ్మ వారికి సంప్రదాయ బద్ధంగా సారెను సమర్పించారు.

19న హార్సిలీహిల్స్ టౌన్‌షిప్ కమిటీ సమావేశం

బి.కొత్తకోట:ఈనెల 19న మండలంలోని హార్సిలీహిల్స్‌పై టూరిజం కాన్ఫరెన్స్ హాలులో హార్సిలీహిల్స్ టౌన్‌షిప్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్టు మదనపల్లె ఆర్డీఓ, కమిటీ చైర్మన్ ఎంఎస్. మురళీ బుధవారం తెలిపారు. కొండపై చేపట్టదలచిన అభివృద్ధి పనులు, ప్రతిపాదనలు, జరుగుతున్న పనులపై సమీక్షించడం, సమస్యలపై చర్చించి పరిష్కార చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సమావేశం ఉదయం 10:30 గంటలకు ప్రారంభమవుతుందని, సంబంధిత శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

ఆంగ్లంలో పట్టుసాధించాలి

మదనపల్లె : ఉద్యోగ అన్వేషణలో ఉన్న ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్ గ్రాడ్యుయేట్లు కమ్యూనికేషన్ ఇంగ్లీష్‌లో పట్టు సాధిస్తే ఉపాధి అవకాశాలు సులువుగా పొందవచ్చని ఎమ్మెల్యే నవాజ్ బాషా అన్నారు. బుధవారం పట్టణంలోని సొసైటీకాలనీ సంస్కృతి పాఠశాల పక్కన రాజూస్ కమ్యూనికేటివ్ ఇంగ్లీష్ ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. సామాజిక సేవాదృక్పథంతో శిక్షణ సంస్థను నెలకొల్పడంపై వ్యవస్థాపకులు రాజు ఆశీర్వాదం, క్రిష్టఫర్ శ్యామ్యూల్, డాక్టర్ పద్మిని ఆనంద్ తదితరులను అభినందించారు.

దరఖాస్తు చేసుకోండి

మదనపల్లె : మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పద్మాంజలిదేవి తెలిపారు. ఒక వైద్యుడు, రెండు కౌన్సిలర్, రెండు వార్డుబాయ్ పోస్టులు ఉన్నాయన్నారు. వైద్యుడి పోస్టుకు రూ.60వేలు, కౌన్సిలర్ పోస్టుకు రూ.17,500లు, వార్డుబాయ్‌కు రూ.13వేలు వేతనంగా లభిస్తుందన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు అర్హులైన వారు ఈ నెల 18వ తేదీ సాయంత్రం ఐదు గంటల్లోపు నేరుగా గానీ, పోస్టుద్వారా గానీ తమ దరఖాస్తులను మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో అందజేయాలని కోరారు.

పంపిణీకి ఇంటి పట్టాలు సిద్ధం చేయండి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి

పీలేరు రూరల్ : పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా పీలేరులో మూడో విడత ఇళ్ల పట్టాల పంపిణీకి సిద్ధం చేయాలని మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథ రెడ్డి అన్నారు. బుధవారం కోటపల్లె తన నివాసంలో పార్టీ నాయకులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీఐఐసీ లేఅవుట్–3లో మూడో విడత 1974 మంది లబ్ధిదారులకు లక్కీడిప్ ద్వారా ప్లాట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. ఈ నెల 17న ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పట్టాలు లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే అదే రోజు షాదీమహల్‌కు భూమి పూజ, ఆర్వో ప్లాంట్ల ప్రారంభోత్సవం ఉంటాయని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సతీష్‌రెడ్డి, సర్పంచ్ డాక్టర్ హబీబ్‌బాషా, మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కడప గిరిధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఎస్.వి. చలపతి, ఎంపీటీసీ నరసింహారెడ్డి, నాయకులు హుమయూన్, ఆనంద్, ఉదయ్, కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, ఎంపీడీవో మురళీమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ కుసుమకుమారి

రామసముద్రం: అభివృద్ధి దిశగా జగనన్న ప్రభుత్వం పరుగులు తీస్తోందని ఎంపీపీ కుసుమకుమారి, వైస్ ఎంపీపీలు రమణారెడ్డి,గంగాధర్ నాయుడు తెలిపారు. బుధవారం మండలంలోని గుంతయంబాడి గ్రామంలో ఎస్సీ కాలనీకి రూ.10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే నవాజ్‌బాషా సహకారంతో, ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి నిధులు రూ.10 లక్షలతో గ్రామానికి సీసీ రోడ్డు మంజూరు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో ప్రజల అవసరాలను గుర్తించి పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. అలాగే త్వరలోనే మురుగునీటి కాలువలు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, నాయకులు నందకిషోర్ రెడ్డి, కృష్ణారెడ్డి, శివ, భాస్కర, గంగిరెడ్డి, మునిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యాకానుక స్టాక్‌పాయింట్ పరిశీలన

నిమ్మనపల్లె : నాలుగో విడత జగనన్న విద్యాకానుక మండల స్టాక్‌పాయింట్లను పటిష్టంగా నిర్వహించాలని సమగ్ర శిక్ష జిల్లా కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి జి.కరుణాకర్ అన్నారు. బుధవారం నిమ్మనపల్లె ప్రాథమిక పాఠశాలలో ఎంపిక చేసిన జగనన్న విద్యాకానుక మండల స్టాక్‌పాయింట్ ఎంఈఓ రాజగోపాల్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం స్టాక్‌పాయింట్ల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 12వ తేదీ పాఠశాలలు పునఃప్రారంభించేనాటికి విద్యార్థులందరికీ జగనన్న విద్యాకానుక కిట్లను అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆ మేరకు కిట్లలోని వస్తువులను భద్రపరిచేందుకు ప్రతి మండలంలోనూ స్టాక్‌పాయింట్లను ఎంపిక చేయడం జరిగిందన్నారు. స్టాక్‌పాయింట్లలో వస్తువుల భద్రతకు సంబంధించి సదుపాయాలు పూర్తిస్థాయిలో సమకూర్చాలన్నారు. విద్యా కానుక మెటీరియల్‌ను జాగ్రత్తగా భద్రపరచి సక్రమంగా పాఠశాలలకు పంపిణీ చేయాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏఈఎం రజని, ఎంఐఎస్ కోఆర్డినేటర్ నరసింహులు, సీఆర్పీలు సుధాకర్, పద్మనాభం, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'దుర్యోధన వధ' నాటకం



మహాభారత యజ్ఞంలో ధుర్యోధన వధ ఘట్టం

కలకడ : మహాభారత యజ్ఞంలో భాగంగా బుధవారం చివరి రోజు నిర్వహించిన దుర్యోధన వధ నాటకం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. మహాభారత యజ్ఞంలో భాగంగా 18 రోజులు 18 పర్వాలను వ్యాస జననం నుంచి దుర్యోధన వధ వరకు శ్రీవెంకటేశ్వర నాట్య కళామండలి పీలేరు వారు రాత్రి నాటకాలను ప్రదర్శించి, పగలు హరికథను తిరుపతికి చెందిన భాగవతారణి కౌసల్య వినిపించారు. భక్తుల సహకారం మరువలేనిదని ధర్మకర్తలు రామయ్య, వెంకట్రమణనాయుడు కొనియాడారు.

ఇళ్ల కోసం కొత్తగా 1,400 దరఖాస్తులు

బి.కొత్తకోట: బి.కొత్తకోట నగర పంచాయతీ పరిధిలో ఇళ్ల కోసం పేదల నుంచి అందిన 1,400 దరఖాస్తులపై అధికారులు బుధవారం నగర పంచాయతీ కార్యాలయంలో కమిషర్ పలసాని నరసింహప్రసాద్, తహసీల్దార్ ధనుంజయలు, హౌసింగ్ డీఈ శ్రీహరిరావులు సమీక్షించారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి చేపట్టిన గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఇళ్ల కోసం అందిన దరఖాస్తులకు స్థలాలు కేటాయించడం కోసం 90 రోజుల కార్యక్రమం ద్వారా స్థలాల కేటాయింపుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. నగర పంచాయతీలో 1,227 పక్కా గృహాలు మంజూరవగా అందులో 111 నిర్మాణాలు ప్రారంభం కాలేదని, మిగతా ఇళ్ల నిర్మాణాలు వివిధస్థాయిల్లో ఉన్నట్టు చెప్పారు. దీని కోసం ఇప్పటి వరకు ప్రభుత్వం రూ.6.58 కోట్ల బిల్లులు చెల్లించిందని చెప్పారు. అర్హత కలిగిన పేదలకు ఇంటిస్థలం, పక్కా గృహం మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

పన్నులకు మినహాయింపు

కమిషనర్ నరసింహప్రసాద్ మాట్లాడుతూ నగర పంచాయతీ ప్రజలు పంచాయతీ కాలంలో 2013–14 ఆర్థిక సంవత్సరం నుంచి 2017–18 ఆర్థిక సంవత్సరం వరకు పన్నుల బకాయిలు చెల్లించాల్సిన అవసరం లేదని, వీటిని ప్రభుత్వం రద్దు చేసిందని చెప్పారు. 2018–19 నుంచి ఎవరైనా పన్నులు చెల్లించి జమ కానివి ఉంటే వాటి వివరాలు, రశీదులతో ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

'జగనన్నే మా భవిష్యత్తు'కు అపూర్వ స్పందన







పీలేరులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం, కలికిరి: పత్తేగడ గ్రామంలో ఇంటింటి ప్రచారం, కేవీపల్లె : లక్ష్మీరెడ్డిగారిపల్లెలో ప్రచారం చేస్తున్న నాయకులు

పీలేరు : పీలేరు పట్టణంలో జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు విస్తృతంగా చేపట్టారు. బుధవారం పీలేరు పట్టణంలోని అజంతా మిట్ట, లక్ష్మీపురం, చెన్నారెడ్డివీధి, యర్రమరెడ్డిగుట్ట, మండలంలోని అన్ని గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నీవే జగన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, ప్రస్తుతం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో చేపట్టిన పథకాలకు వ్యత్యాసాలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎ.టి. రత్నశేఖర్‌రెడ్డి, సర్పంచ్ డాక్టర్ హబీబ్‌బాషా, వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మహిత, ఆనంద్, మాజీ ఏఎంసీ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, నాయకులు శ్రీనాథరెడ్డి, జయపాల్‌రెడ్డి, ఉదయ్‌కుమార్, పాల్గొన్నారు.

జగన్‌ను మరోసారి సీఎం చేయడమే లక్ష్యం

కేవీపల్లె : రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయడమే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మీరెడ్డిగారిపల్లెలో జనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నీవే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కొన్ని వర్గాలకు, కొంత మందికి మాత్రమే ప్రభుత్వ పథకాలు అందేవని తెలిపారు. అదే ప్రస్తుతం జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని రాష్ట్రప్రభుత్వంలో కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, గజ్జెల శీన్‌రెడ్డి, ఎంపీపీ ఈశ్వరమ్మ, జెడ్పీటీసీ గజ్జెల శృతి, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ సతీష్ రెడ్డి, నాయకులు యర్రమరెడ్డి, సైపుల్లాఖాన్, రాజన్న, రవీంద్రరెడ్డి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

ముమ్మరంగా ఇంటింటా ప్రచారం

కలికిరి: వైఎస్సార్‌సీపీ చేపట్టిన జగనన్నే మా భవిష్యత్తు– మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆ పార్టీ నేతలు పలు గ్రామాలలో ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అందిన లబ్ధి, ప్రజా సంక్షేమ పథకాలపై ఇంటింటా సంతృప్తి స్థాయిని నమోదు చేసుకున్నారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీలలో దాదాపు పూర్తి స్థాయిలో అమలు చేసి, ప్రతి కుటుంబానికి మేలు జరిగిఉంటేనే ప్రభుత్వాన్ని మరోసారి బలపరచాలని కోరారు. కార్యక్రమాలలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు సహదేవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రమేష్ కుమార్ రెడ్డి, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ రెడెప్ప, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రత్నశేఖర్ రెడ్డి, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, గంగయ్య, నాయకులు మధుసూదన్ రెడ్డి, వెంకటపతి, శ్రీనివాసులు రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఎస్టీడి హరి, ఎంపీటీసీ సభ్యుడు అల్లాబక్షు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నా మళ్లీ సీఎం కావాలి

గుర్రంకొండ: మళ్లీ పది సంవత్సరాలు జగనన్న ముఖ్యమంత్రిగా ఉండాలి స్వామీ అంటూ ఓ వృద్ధురాలు ఆనందగా పేర్కొంది. బుధవారం మండలంలోని ఎల్లుట్ల గ్రామంలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు భవిష్యత్తు కార్యక్రమంలో వృద్ధురాలు గౌరమ్మ అందరికీ కనువిప్పు కలిగించేలా మాట్లాడారు. ప్రతినెలా ఒకటో తేదీనే వలంటీర్ ఇంట్లోకి వచ్చి పింఛన్ డబ్బులు ఇస్తున్నాడు. ప్రతినెలా రేషన్ సరుకులు ఇంటి వద్దకే వచ్చి ఇస్తున్నారు. ఏ ప్రభుత్వ పథకమైనా నేరుగా బ్యాంకుల్లో డబ్బులు వేస్తున్నారు. నిరుపేదలు జగనన్న ఇచ్చే డబ్బులు ఇంట్లో పెట్టుకొని ధైర్యంగా జీవిస్తున్నారు. ఇంతకన్నా ఎం కావాలి అనే సంతోషంగా చెప్పింది.

అర్హతే ప్రామాణికంగా పథకాలు

కలకడ : జగనన్న ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నట్లు ఎంపీపీ శ్రీదేవి, వైస్ ఎంపీపీ జల్లా క్రిష్ణకుమారి, కోన సర్పంచ్ జల్లా రాజగోపాల్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం మండలంలోని కోన,ముడియంవారిపల్లె, కదిరాయచెర్వు, ఎనుగొండపాళ్యం, కె.బాటవారిపల్లె పంచాయతీలలో సచివాలయ లంటీర్లు, గృహ సారధులతో కలిసి జగనన్నే మా భవిషత్– మానమ్మకం నువ్వేజగన్ కార్యక్రమంలో నిర్వహించారు. కార్యక్రమంలో మోహన్‌రాజ్, కుమార్‌నాయుడు, సరళ, చింతకుంట హరినాథరెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కు స్థలం కేటాయించాలి

పీలేరు రూరల్ : పీలేరులో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కు స్థలం కేటాయించాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి రవిచంద్రబాబు కోరారు. బుధవారం స్థానిక తహసీల్దార్ రవిని కలసి కలిసి పీలేరుకు రూ. 295.77 కోట్లతో ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ మంజూరైందన్నారు. ఫుడ్ ప్రాసిసింగ్ యూనిట్ ఇండస్ట్రీ నెలకొల్పడానికి 30 ఎకరాల అనువైన స్థలం కావాల్సి ఉందని తెలిపారు. రాష్ట్రంలో 26 పార్లమెంట్ నియోజకవర్గాలు ఉండగా ఒక్కో నియోజకవర్గానికి ఒక్కో ఫుడ్ ప్రాసిసింగ్ యూనిట్ మంజూరైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఈ నెల 17న ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషా పర్యటన అనంతరం స్థలాన్ని పరిశీలించి కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌వో సుకుమార్‌రెడ్డి, జిల్లా రైతు సలహా మండలి సభ్యులు బోడేషావలి పాల్గొన్నారు.



తహసీల్దార్‌తో మాట్లాడుతున్న జిల్లా ఉద్యానశాఖ అధికారి రవిచంద్రబాబు